సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికే సాధ్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన రాయచోటి లోని తమ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం రాష్ట్ర గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ

-5లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 3, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

-ఎస్పీ, సీఐ, ఎస్‌లను సస్పెండ్ చేయాలి

:సీపీఐ అన్నమయ్యజిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

వార్త-8లో

యువత.. పెడదారి..!

విశాలాంధ్ర - రాజంపేట: దేశ అభివృద్ధి లో కీలకంగా వ్యవహరించాల్సిన యువకులు అడ్డదారులు తొక్కుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్, పేకాట, ఆన్లైన్ గేమ్స్ వంటివి ఆడుతూ లక్షలాది రూపాయలను నష్టపోతున్నారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పులు చేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మరోవైపు డ్రగ్స్, మద్యం వంటి అలవాట్లకు బానిసలుగా మారుతూ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఈ తరహా యువకుల సంఖ్య గత కొన్నాళ్లుగా పెరుగు తోంది.చెడు స్నేహాలు, అలవాట్లతో ప్రాణాల మీదకు తెచ్చు కుంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వారిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగి వరకూ ఉండడం గమనార్హం.నగర, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా చిన్న వయసులోనే బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్న వారి సంఖ్య పెరుగు తోంది. మొదట తక్కువ మొత్తంతో ప్రారంభి స్తున్నారు. ఆ మొత్తా న్ని రాబట్టుకునే ప్రయ త్నం లో వేలు, లక్షలు పోగొట్టు కుంటున్నారు. అందుకోసం దొరికిన చోటల్లా అప్పులు చేస్తున్నారు. ఓ యువకుడు కొద్ది రోజులుగా ముభావంగా ఉండడంతో పాటు ఇంట్లో వాళ్లను తరచూ డబ్బులు అడగడం మొదలెట్టాడు. ఎందుకని అడిగితే సమా ధానం చెప్పడం లేదు. గట్టిగా నిలదీస్తే చనిపోతానంటూ బెదిరించ సాగాడు. తల్లిదండ్రు లకు విషయం ఏమిటో అర్థం కాక మానసిక వైద్యుడి వద్దకు తీసుకువెళ్లారు. సదరు వైద్యుడు కౌన్సెలింగ్ నిర్వహించి మెల్లగా విషయాన్ని రాబట్టారు. తల్లిదండ్రులకు తెలియ కుండా నాలుగు లక్షలు రూపాయలు అప్పు చేసి, ఆన్లైన్లో పేకాటలో

-5లో

బెట్టింగ్, ఆన్లైన్లో పేకాట/గేమ్స్

వ్యసనపరులుగా మారుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు

తక్కువ మొత్తంతో మొదలెట్టి లక్షల్లో పోగొట్టుకుంటున్న వైనం

కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పులు

అవి చెల్లించలేక నానా తిప్పలు

ఆలస్యంగా గుర్తిస్తున్న తల్లిదండ్రులు

చిటిమిటిచింతల గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

భూములు,ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలి

సిపిఐ వైఎస్ఆర్ కడపజిల్లా కార్యదర్శి గాలి చంద్ర

వార్త-8లో

అన్నప్రాసనే....

అయువు తీసిందా..

● ఆరు నెలల పసికందు మృతితో తల్లిదండ్రులకు కడుపుకోత

విశాలాంధ్ర- మదనపల్లె :- రోజూ బిడ్డతో ఆడుకుంటున్న తల్లికి, కుటుంబ సభ్యులకు అంతులేని ఆనందం. పేరు పెట్టి అన్నప్రాసన చేయాలన్న తలంపుతో ఆదివారం గుడికి వెళ్లారు. పేరు పెట్టి అన్నప్రాసన చేసి బయటకు రాగానే బిడ్డలో కదలికల్లేవు. ఏమైందో ఏమోనని పరుగు పరుగున ఆసుపత్రికి చేరుకున్నా రు. పరీక్షించిన వైద్యులు బిడ్డ లేదని చెప్పడం తో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ హృదయ విదారక సంఘటన ఆదివారం మదనపల్లె జిల్లా ఆస్పత్రి వద్ద కనిపించింది. మృతి చెందిన

-2లో

ఏప్రిల్ 26, 27 తేదీల్లో మదనపల్లిలో

ఇస్కఫ్ రాష్ట్ర మహాసభలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగితాల రాజశేఖర్

-వార్త మెయిన్‌లో

జాతీయ రహదారిపై

ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని గుర్తించండి

చెన్నూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ అశోక్‌కుమార్

వార్త-7లో

ఇది అసాధారణ బడ్జెట్

విశాలాంధ్ర-వేంపల్లి: 2025-26 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంటులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అసాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి నాయకురాల సుష్మ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బడ్జెట్ పేద మధ్యతరగతి వారికి భారీగా లాభం చేకూర్చేలా ఉందన్నారు. మధ్యతరగతి ఉద్యోగులకు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడంతో పాటు సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తూ అసంఘటిత రంగం వాళ్ళకి మరియు నెల జీతం లేని వాళ్ళకి వారికి కూడా భరోసా కల్పిస్తూ ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, జీరో బడ్జెట్ వ్యవసాయానికి ఈ బడ్జెట్లో కేటాయింపు జరగడం శుభ పరిణామన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందనడానికి ఈ బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు.

ఫీజుల పేరుతో జగన్‌రెడ్డి చేస్తున్న ఉద్యమాలు ఆపాలి

విశాలాంధ్ర–మదనపల్లె: వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫీజుల పేర్లతో ఫిబ్రవరి 5న ఫీజు పోరు అని చేస్తున్న ఉద్యమాలను ఆపాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. మదనపల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్పురి రమేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో 2000 కోట్లు బకాయిలు పెండింగ్లో పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలు నాశనం చేశారన్నారు ఫీజు పోరు పేరుతో జగన్ రెడ్డి ధర్నాకు పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఫీజు పోరు పేరుతో రోడ్డుపైకొచ్చి దొంగ నాటకాలు ఆడితే జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులు తరిమి కొట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కుమార్ శేఖర్. జిల్లా కార్యనిర్వహన కార్యదర్శి కె రాజేష్ .వక్కలగడ్డ రెడ్డిప్రసాద్. గౌతమ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా బిఎస్ఎన్ఎల్ టవర్

విశాలాంధ్ర -రామసముద్రం : మండలంలోని కాప్పల్లిపంచాయతీ అజ్జమ రెడ్డి పల్లి వద్ద ఏర్పాటుచేసిన బిఎస్ఎన్ఎల్ టవర్ అలంకారప్రాయంగా మారిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం నెట్వర్క్ పోటీ ప్రపంచంలో బిఎస్ఎన్ఎల్ తక్కువ నెలసరి ప్లాన్లతో మిగిలిన ప్రవేట్ టెలికాం కంపెనీలకు సవాల్ విసిరింది . దీంతో చాలామంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ కు మారారు. అయితే టవర్ ఏర్పాటు చేసినా నెట్వర్క్ లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నామని వినియోగదారులు చెబుతున్నారు ఇప్పటికైనా సంబంధిత బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు స్పందించి సక్రమంగా టవర్ పని చేసే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

.. ఆయువు తీసిందా..

(మొదటి పేజీ తరువాయి) పసికందు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గుర్రంకొండ మండలం, మర్రిమాకులపల్లెకు చెందిన బాలాజీ నాయక్, భారతి లకు ఏడాదిన్నరకితం వివాహమైంది. వీరికి ఆరు నెలల క్రితం పండంటి మగ బిడ్డ జన్మించాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న బిడ్డకు అన్నప్రాసన చేసి పేరు పెట్టాలని బంధువులతో కలిసి ఆదివారం తరిగొండ వద్ద ఉన్న లక్ష్మీ నరసింహస్వామి గుడికి వెళ్లారు. అక్కడ బిడ్డకు పూర్విక్ నాయక్ అని నామకరణం చేసి అన్నప్రాసన చేశారు. సంతోషంగా బయటికి వచ్చిన వారి ఆశలు క్షణాల్లో ఆవిరైపోయాయి. అన్నప్రాసన చేసిన కొద్దిసేపటికే బిడ్డ లో చలనం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కన్నులు తెరవలేదు, ఉలుకూ పలుకూ లేదు. ఏమైందో ఏమోనన్న కంగారుతో తండ్రి పరుగు పరుగున ద్విచక్ర వాహంలోనే బిడ్డను తీసుకుని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి చేరుకున్నాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆ పసికందు మృతి చెందినట్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దేవుని సన్నిధికి వెళ్ళిన క్షణాల వ్యవధిలోనే తల్లిదండ్రులకు కడుపుకోత మిగలడంతో మేమేం పాపం చేసాం దేవుడా అంటూ విలపించడం చూపరులను తీవ్రంగా కలచివేసింది. ఆర్తనాదాలు చేసుకుంటూ మృతదేహాన్ని తీసుకొని వెళ్ళిపోయారు. ఇలాంటి శిక్ష పగవారికి కూడా రాకూడదంటూ అక్కడి వారు చర్చించుకుంటూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా... ఉల్లాసంగా ముగిసిన కడప బాలోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని సెయింట్ జోసెఫ్ బాలుర పాఠశాలలో ఈ నెల 1,2 తేదీల్లో నిర్వహించిన కడప బాలోత్సవం -2 పిల్లల పండగ ఉత్సాహంగా... ఉల్లాసంగా ముగిసింది. మొదటి రోజు వెయ్యి మంది, రెండవ రోజు 1,970 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో భాగస్వాముల య్యారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు బాలోత్సవం కమిటీ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, తెలుగు కథా రచన, చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు, మ్యాప్, దినపత్రికా పఠనం పోటీలు జూనియర్స్, సీనియర్స్, సబ్ జూనియర్స్ గా విభజించి పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. యువత వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేసుకుంటున్నారో నాటిక రూపంలో సిద్ధవంత నలంద స్కూల్ విద్యార్థులు కళ్లకు కట్టినట్లు చూపించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు వ్యక్తిగతంగా, గ్రూప్లుగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్స్ అందించారు. యాక్టరింగ్, వాలంటీర్ల ర్లుగా పని చేసిన ఎస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఎస్ఐ నాయకులు రాహుల్ రవి, విజయ్, ఉదయ్కి మెమెంటోలు అందించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వైవీయూ విసి ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ గమ్యాన్ని తల్లిదండ్రుల ద్వారా నిర్ణయించుకుంటారని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన కమిటీ అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ అందరి సహారంలో ఇంతటి కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వరరెడ్డి ,నాగముని రెడ్డి, రాజశేఖర్ రాహుల్, శివరాం. కల్చరల్ కన్వీనర్ వెంకటసుబ్బయ్య, అకడమిక్ కన్వీనర్ మహేష్. గోపి, సత్తార్ ఫైజీ మగుల్బాష, దేవదత్తం. సుందరయ్య రామకృష్ణారెడ్డి, బాల యల్లారెడ్డి, ప్రొఫెసర్ మృత్యుంజరావు, ఉష్మా తులసి, అరుణ, సరస్వతి, సునీత, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ వీర సుదర్శనం,స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జాన్సన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చంద్రబాబుది ప్రజాస్వామ్య పాలన :టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి చంద్ర బాబుది నిజమైన ప్రజాస్వామ్య పాలన అని అని టిడిపి సీనియర్ నేత తూగుట్ల మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. పట్టణంలో ఆయన నివాసంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 2014-19 వరకు పులివెందుల పట్టణంలో సమగ్రాభివృద్ధి జరిగిందన్నారు. కృష్ణాజలాలను పులివెందుల ప్రాంతానికి రప్పించడంలో చంద్రబాబు కృషి మరువ లేనిదన్నారు. ఈ కృష్ణా జలాల ద్వారా చెరువులు, కుంటలకు నీరు అందించి రైతులకు ఎంతో తాడ్పాటు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ఆరాచక పాలన సాగించిందన్నారు. సంబంధం లేకున్నా వివిధ రకాలుగా తనను మానిసిక వేదనకు గురిచేయడమే కాకుండా ఏకంగా 9కేసులు నమోదు చేయించారన్నారు. ఈ విధంగా జగన్ దుష్టపాలనను సహించలేకనే 2024 ఎన్నికల ల్లో వైసీపీకి రాష్ట్ర ప్రజలు కేవలం 11సీట్లు మాత్రమే ఇచ్చారన్నా రు. కానీ ఎర్రగురి వింద తన నలుపు ఎరుగనట్లు అన్న చందంగా వారు చేసిన తప్పులను ఇప్పుడు కూటమి పాలనపై రుద్దడం శోచనీయమన్నారు. ఇక పులివెందుల నియోజక వర్గంలో నలుదిశగా అభివృద్ధి చేపట్టేందుకు ఇన్‌చార్జి బిటెక్ రవి కృషి చేస్తున్నారన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం బిటెక్ రవిపై అసంబద్ధ ప్రకటనలు చేయడం శోచనీయమన్నారు. 2029 ఎన్నికల్లో కూడా చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆయన జోస్యం చెప్పారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో తూగుట్ల సిద్దారెడ్డి, సుబ్బారెడ్డి, ఫయాజ్ పాల్గొన్నారు.

ఫీజుపోరు పోస్టర్ అవిష్కరించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - బద్వేలు : మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల ఐదవ తేదీన నిర్వహిస్తున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ పిలుపునిచ్చారు. బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైయస్సార్ సీపీ ఫీజు పోరు పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మీడియాతో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్న కూటమి సర్కార్ పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందన్నారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించకపోతే కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ జే సి ఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ సింగనమల వెంకటేశ్వర్లు, ఏరియా కన్వీనర్ చెన్న కృష్ణారెడ్డి, మాజీ ఏపీఐఐసి డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు శ్రీరాములు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో వేదిక్ మ్యాథ్స్‌లో సత్తా చాటిన చరిత

విశాలాంధ్ర-నందలూరు : మండలం నందలూరుకు చెందిన గణిత లెక్చరర్ రామ నరసింహులు కుమార్తె ఎ.చరిత వేదిక్ మ్యాథ్స్ వాల్యూం 5 నందు జిల్లా స్థాయిలో తన సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యిందని ఒక ప్రకటనలో తెలిపారు. చరిత ఇప్పుడే కాక ఇంతక ముందు జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ వాల్యూం 3 నందు ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ వాల్యూం 3కి ఎంపిక అయ్యిందని చరిత తండ్రి అయినటువంటి రామ నరసింహులు తెలిపారు. చరిత ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి కూడా ఎక్కిన విషయం గమనార్హం. తన కుమార్తెను చూసి తల్లిదండ్రులుగా చాలా గర్వ పడుతున్నాము అని ఆయన అన్నారు.

మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె:- మదనపల్లి మండలం పెంచుపాడు జడ్పీ హైస్కూల్ నందు దండు చారిటబుల్ ట్రస్ట్ దండు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్, రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెంచుపాడు మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలు పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు మరియు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంచిపాడు సర్పంచ్ మనోహర్, అంకి శెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ %ూ:ూ%. కరీముల్లా, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూనిస్ పెంచుపాడు నాయకులు మజ్జిగ కేశవ, కొత్తపల్లి మహేష్, చరణ్, మల్లికార్జున్ రెడ్డి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

హిందూ సమాజ స్థాపనకే సామాజిక సమరసిత యాత్ర

విశాలాంధ్ర - మైదుకూరు : హిందూ సమాజాన్ని నిర్మించడం కోసం హిందూ సమాజంలో లోపల ఉన్నటువంటి అంతర్గత సమస్యని మనమే పరిష్కరించుకోవడం కోసం ఈ సమాజాన్ని సంసిద్ధం చేసేందుకు సామాజిక సమరసిత యాత్ర మైదుకూరులో జరిగింది. దీని అర్థం చేసుకొని హిందూ సమాజం మొత్తం ఆ బాటలో పయనించే విధంగా మనందరం సరైనటువంటి ప్రతినిధులుగా జీవించే ప్రయత్నం చేసే విధంగా ఆశిస్తూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానం రచించిన బనగానపల్లె చింతమాను మఠం నుండి బ్రహ్మంగారు జీవ సమాధి అయినటువంటి బ్రహ్మంగారిమఠం వరకు ఆరు రోజులుగా చేపట్టిన సామాజిక సమరసతా యాత్ర మైదుకూరు చేరుకుంది. ఈ సందర్భంగా మైదుకూరు పురపాలక పరిధిలోని వనికంట రోడ్డులో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో సామాజిక సమరసత యాత్ర సమావేశం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీనివాసరెడ్డి, అభినవ శంకరానంద స్వామి చాగలమర్రి ఆశ్రమం, లక్ష్మీపతి స్వామీజీ బండి అన్న ఆశ్రమం బి కోట ఆశ్రమం, మైదుకూరు బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, విశ్వహిందూ పరిషత్ సమరత సేవ ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

విశాలాంధ్ర–రాయచోటి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు ఆదివారం రాయచోటిలోని డైట్ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు పరుశురాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ విద్యా దాయిని అయిన సరస్వతి పుట్టిన రోజును వసంత పంచమిగా జరుపుకుంటామని, ఈరోజు నుంచి వసంత రుతువు ప్రారంభమవుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఫిబ్రవరి 2-1982 సంవత్సరంలో ప్రారంభించారు. సంస్థాపన దినోత్సవంను మనం ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి హాజరైన మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తిరుపతి సహ కార్యవాహ రాజేంద్ర, ఆపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షురాలు గోవిందమ్మ, నాయకులు మల్లికార్జున, గంగన్న, సుధాకర్, కవిత, సుశీల, రామాంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

సమష్టిగా మానవత సంస్థను ముందుకు తీసుకువెళ్ళాలి

విశాలాంధ్ర–రాయచోటి: మానవత సంస్థలో జరిగే లావాదేవీలను ఎప్పటికప్పుడు అకౌంట్స్‌ను క్రమబద్ధీకరించుకోవాలని మానవత సంస్థ ముఖ్య నేతలను వ్యవస్థాపకులు ఎన్.రామచంద్ర రెడ్డి కోరారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రతిభా జూనియర్ కళాశాల లో మానవత డివిజన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వ్యవస్థాపకులు ఎన్.రామచంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతూ అన్ని శాఖలు సమిష్టి సమన్వయంతో మానవత సంస్థ ద్వారా సేవలందించాలని సూచించారు. అధ్యక్షులు, సెక్రెటరీలు ఏడాది వరకే కొనసాగుతా రని, అన్ని కార్యక్రమాలు వారి ద్వారా జరగాలని అప్పుడే వారు సంతృప్తిగా పదవి కాలం ముగిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుం డా అందరు కూడా సహృదయంతో సేవలందిస్తూ మన సంస్థను మరింత ముందుకు తిసుకువెళ్ళాల్సిన బాధ్యత మీదే అన్నారు.

హార్సిలీహిల్స్‌లో మిట్స్ ఎన్‌సిసి విద్యార్థుల ట్రెక్కింగ్

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి, మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ స్థానిక హార్సిలీ హిల్స్ నందు ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో బాగంగా కళాశాలలోని ఎన్సిసి క్యాడెట్స్ ఉదయం హార్సిలీ హిల్స్ పైకి చేరుకున్నట్లు ఎన్.సి.సి లెఫ్టినెంట్ ఎన్ నవీన్ కుమార్ తెలిపారు. దేశ రక్షణ కొరకై అత్యవసర సమయాలలో ప్రతి ఒక్కరిని కాపాడుటకు వీలుగా క్యాడెట్స్ ట్రైనీ అయి ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు. హిల్స్ లో క్యాడెట్స్ కు సి సెరిటిఫికేట్, బి సర్టిఫికెట్ల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హవల్దార్ నందన్ రామ్ , హవల్దార్ మదన్ 35-ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల మండలం తాతిరెడ్డిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన భాగవత సప్తాహం ఆదివారం ముగిసింది. ఆలయ కమిటీ వారు భాగవత పండితులు తదితారులకు అల్పాహారం, ప్రసాదం ఏర్పాటు చేశారు. అనంతరం భాగవత పండితులను సన్మానించారు. కాగా గత నెల విజయవాలో జరిగిన హైందవశంఖారావం సభ విశేషాలతో కూడిన హిందూనగారా మాస పత్రికను మీడియా ఇన్‌చార్జి యాగంటి బాలకృష్ణారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో రామ కంచిరెడ్డి సమాజం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య కేసులో ట్విస్ట్

భర్తే చంపేశాడని పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర– మదనపల్లె : మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య కేసులో పెద్ద ట్విస్ట్ చోటు చేసుకుంది. భర్తే హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. మదనపల్లె పట్టణం రామారావు కాలనీకి చెందిన రెడ్డి రోజా (35), ను నిమ్మనపల్లె రోడ్లోని విద్యోదయ స్కూల్ సమీపంలో ఉంటున్న లక్ష్మి రవి కుమార్ కిచ్చి 15 ఏళ్ల క్రితం వివాహం జరిపించారు. లక్ష్మి రవికుమార్ ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తుండగా, రెడ్డి రోజా కలికిరి మండలం పారపట్ల సచివాలయంలో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తోంది. అయితే వీరిద్దరికి పిల్లలు పుట్టలేదు. శనివారం బంధువుల ఇంటిలో జరుగుతున్న ఓనీల ఫంక్షన్ కు వెళ్లేందుకు రెడ్డిరోజ, లక్ష్మి రవికుమార్ దంపతులు రామారావు కాలనీలోని ఇంటి పై గదిలోకి సిద్ధ పడేందుకు వెళ్లారు. కాసేపటికే లక్ష్మి రవికుమార్ తలుపు గడియ పెట్టుకుని బయటకు వెళ్లిపోయాడు. కుమార్తె ఎంత సేపటికి రాకపోవడంతో తల్లి మనవడిని పైకి పంపింది. పిల్లవాడు పైకి వెళ్లి తలుపు తెరచి చూసి గట్టిగా కేకలేశాడు. కుటుంబసభ్యులు పరుగున వెళ్లి చూడగా రెడ్డిరోజ ఉరికి వేలాడుతూ కనబడింది. వెంటనే కిందకు దింపి ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందిన ట్లు వైద్యులు తెలిపారు. అందరూ ఆత్మహత్యగా భావించారు. కాగా భర్తే హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించాడని మృతురాలి తండ్రి రెడ్డప్ప పోలీసుల కు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతురాలి భర్త లక్ష్మీరవికుమార్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆశాల అక్రమ బదిలీలు ఆపాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర–కడప రూరల్ : జిల్లాలో ఆశా కార్యకర్తల అక్రమ బదిలీలు, రాజకీయ నాయకుల, అధికారుల వేధింపులు, బెదిరింపులు ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం హోచిమిన్ భవన్ లో ఆదివారం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో గుంటి.వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ కే.కల్పన మాట్లాడుతూ ఆశా కార్యకర్తల కు బదిలీల నిబంధనలు లేవని వారు వారి గ్రామ పరిధిలో ఉన్న జనాభాకు పని చేయవలసి ఉన్నదని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అధికారులు నిబంధనలను ఉల్లంఘించి రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం ఆశాలను తొలగించాలని తప్పుడు కంప్లైంట్లు ఇవ్వడం జరుగుతుందని చిరుద్యోగుల పైన కూటమి ప్రభుత్వ నేతలు వేధించడం అక్రమంగా బదిలీలు చేయడం సరైనటువంటిది కాదని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజకీయ నాయకుల ఒత్తిడిలకు,తప్పుడు కంప్లైంట్‌లను పరిగణలోనికి తీసుకొని ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తపేట ఆశా వర్కర్ కాశీ రత్నమ్మ ను అక్రమ బదిలీ చేసి అక్కడ జాయిన్ కాకపోతే ఉద్యోగం నుండి తీసివేస్తామని బెదిరించటం జరిగినది. కాశీ రత్నమ్మకు తన శరీరంలోని అవయవాలలోని ప్రధానమైన కిడ్నీ ఒకటి పుట్టుకతో లేకపోవడం దానిద్వారా అనా రోగ్యంతో ఉన్న కాశీ రత్నమ్మ తన జనాభా పరిధిలో పనిచేస్తానని వేరే దగ్గర కు పోయి పని చేయడానికి ఆరోగ్యం సరిగా లేనందున ఇబ్బంది పడతానని చెప్పి ఏడ్చి మొత్తుకున్న వినిపించు కోకుండా అధికారులు ఆమెపై ఒత్తిడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాశీ రత్నమ్మను ఉద్యోగులను తొలగించాలని మైదుకూరు ఎమ్మెల్యే సిఫారసు చేశాడని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియ జేయడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. తాళ్లపల్లి ఆశా వర్కర్ పార్వతిని కూడా ఇదే తరహాలో బెదిరించి మెమోలు ఇవ్వడం జరుగిందని తెలిపారు. జిల్లాలో బి. కోడూరులో పనిచేస్తున్న భాగ్యలక్ష్మి మరొక ఆశా కార్యకర్తను బెదిరించి వేరే గ్రామంలో పని చేయాలని అక్రమంగా బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే అక్రమ బదిలీలు, వేధింపులు ఆపాలని, ఆశాలకు అధికా రులు ఇచ్చిన మెమోలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి సి.అమ్ములు, బాల కుళాయమ్మ, యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మి, జయమ్మ, కాశీ రత్నమ్మ ఆశాలు పాల్గొన్నారు.

ముగ్గురాయి అక్రమార్కులపై చర్యలు తీసుకోండి:బిజెపి



విశాలాంధ్ర–పులివెందుల: ముగ్గురాయి అక్ర మార్కులపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేముల మండల పరిధిలో అపార ఖనిజ సంపద ఉందన్నారు. ఈ ఖనిజ సంపదపై వేములకు చెందిన ఓ వ్యక్తి కన్నేశారన్నారు. ఇదే అదునుగా భావించిన ఆ వ్యక్తి ముగ్గురాయిని అక్రమంగా తరలించి లక్షలాది రూపాయలు వెనకేసుకున్నారన్నారు. ఈ విషయమై ఇటీవల కాలంలో రెండు రాజకీయ పార్టీల మధ్య చిచ్చు పెట్టిందన్నారు. ఇద్దరి మధ్య విమర్శలు ప్రతి విమర్శలు తారాస్థాయికి చేరాయని తెలిపారు. అంతేకాకుండా వీరి వ్యవహారం ప్రజలకు బేజారు పుట్టించిందన్నారు. ఇదంతా అధికారుల పర్యవేక్షణ కొరబడడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. అధికారులు ఇలాగే వ్యవహరిస్తే మున్ముందు మరిన్ని సంఘటనలు చోటుచేసు కుని ఘర్షణకు దారి తీసే పరిస్థితులు ఉన్నాయ న్నారు. దీంతో శాంతి భద్రతలు కూడా క్షీణించే అవకాశం ఉందన్నారు. ముగ్గురాయి అక్రమ రవా ణా పట్ల నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మైనింగ్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించ డంతో పాటు అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాష్, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కన్నతల్లిపై కుమారుడు దాడి

విశాలాంధ్ర–మదనపల్లె : కని పెంచి.. పెద్ద చేసిన కన్నతల్లి పై కుమారుడు కర్కశంగ వ్యవహరించాడు. తల్లికి వయసు మీద పడిందన్న ఆలోచన కూడా లేకుండా చితక బాదాడు. ఈ సంఘటన న ఆదివారం కురబల కోట మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు.. కురబలకోటకు చెందిన లేట్ రసూల్ సాబ్ భార్య బావాబి (83) కి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నా.. ఒంటరి జీవితం గడుపు తోంది. తన భర్త నుంచి సంక్రమించిన భూమిలో జొన్న కర్రలు పండించుకుని వాటి విక్రయం ద్వారా జీవనం చేస్తోంది. చిన్న కుమారుడు షామీర్ భాష, తల్లికి తెలియ కుండా ఆమెకు ఆసరగా ఉన్న ఆ జొన్న కర్రలను విక్రయించుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లి ఇలా చేస్తే తానెలా బ్రతకాలని కుమారున్ని ప్రశ్నించింది. వృద్ధురా లైన తల్లి అని కూడా చూడకుండా దాడి చేసి గాయపరిచాడు. విషయం తెలుసుకున్న పెద్ద కుమారుడు ముస్తాన్ అహ్మద్ వెంటనే తల్లిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడంతో పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలు ఈ మేరకు.. తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర– తొండూరు: గత నెల 30న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలాలా ఉన్నాయి. సదరు మండ లంలోని గంగాదేవిపల్లె చెందిన గోకనపల్లి పెద్ద గంగిరెడ్డి(49) తోట వద్దకు వెళ్లారు. అక్కడ వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీనితో క్షతగాత్రుడిని వైద్యం కోసం మొదట పులివెందులలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినారు. తిరుపతిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

క్రీడా పోటీలకు పూర్వపు విద్యార్థి విరాళం

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించే క్రీడాపోటీల విజేతలకు పూర్వపు విద్యార్థి, టిడిపి యువనేత సింగారెడ్డి రజనీకాంత్‌రెడ్డి అలియాస్ సూరి రూ.10వేలు విరాళం ప్రకటించారు. ఆ మేరకు మొత్తాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మకు అందజేశారు. 77వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో క్రీడాపోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలల్లో విజేతలకు తనవంతు సాయంగా రూ.10వేలు విరాళం అందించినట్లు రజనీకాంత్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. పాఠశాల పట్ల పూర్వపు విద్యార్థి అందించిన విరాళం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

వికసిత్ భారత్‌కు అద్దం పట్టిన కేంద్ర బడ్జెట్

విశాలాంధ్ర -అట్లూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ దర్శిని కతకు అద్దం పట్టిందని బద్వేల్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారా యణ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై టిడిపి సీనియర్ నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం బద్వేల్ పట్టణంలోని తన నివాసంలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీకి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్లో ఈసారి 5 వేల 936 కోట్ల రూపాయలు కేటాయించారని, అదే సమయంలో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీకి మరో 54 కోట్ల రూపాయలు కేటాయింపులు చేశారని, పోలవరం సవరించిన అంచనాలు రూ.30,436.95 కోట్లకు ఆమోదం తెలియజేయడంతో పాటు పోలవరం బ్యాలెన్స్ గ్రాంట్ 12,157.53 కోట్ల రూపాయలుగా కేంద్రం తెలపడం పట్ల మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్వాగతించారు. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్లో మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని మంచూరు పేర్కొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో 26వ నేత్ర దాన శిబిరం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటికి చెందిన కీ.శే కాకుమాని శాంతమ్మ నేత్రాలను వాళ్ళ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో యల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి అందించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం లయన్ కొత్త సుదర్శన్ మాట్లాడుతూ నేత్ర దానం వల్ల జీవితకాలం ఇద్దరికి చూపును కలిపించడం జరుగుతుందని కీ:శే:కాకుమాని శాంతమ్మ నేత్రాలను దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు రాయచోటి స్వచ్ఛంద సేవా సంస్థల అందరి తరఫున ధన్య వాదాలు తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూన రాయల్ మాట్లాడుతూ మనిషి చని పోయిన తరువాత కూడా అవయవదానం చేయడం వల్ల ఇతరులకు చాలా ఉపయోగాలు ఉన్నాయి కావున ప్రతి ఒక్కరూ అవయ వదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు, ఆర్యవైశ్య సభ్యులు, వృక్ష సంరక్షణ సమితి సభ్యులు, మానవత సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ నాగరాజుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : జాతీయస్థాయి లో పవర్ లిఫ్టిం గ్ పోటీలలో 74వ కిలోల విభాగంలో 450 కేజీల బరువు ఎత్తి ఆంధ్ర రాష్ట్రం తరఫున గోల్డ్ మెడల్ ప్రథమ స్థానం సంపాదించిన మేడిమాకుల గుంతకు చెందిన కొర్లకుంట నాగరాజుకు లక్కిరెడ్డిపల్లి తెదేపా కార్యాలయం లో ఆదివారం రాజంపేట పార్ల మెంట్ డాక్టర్ల సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లగుంట నాగరాజు జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం మన లక్కిరెడ్డిపల్లి ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సాధించాలని ఇతనికి రాష్ట్ర రోడ్డు రవాణా క్రీడ శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం తరఫున మరింత ప్రాధాన్యత నిచ్చే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మన ఊరికి మంచి పేరు తేవాలని తెలిపారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పక్కీరయ్య, మాజీ ఎంపీటీసీ గోవిందు, వెంకటేష్, దప్పేపల్లి, మసూద్, అహ్మద్, లక్ష్మయ్య, వెంక టేశు, టిడిపి కార్యకర్తలు, అతని మిత్రులు పాల్గొన్నారు.

కార్మికోద్యమాలతోనే హక్కుల పరిరక్షణ

విశాలాంధ్ర-రాయచోటి: బలమైన కార్మికోద్యమాల ద్వారానే కార్మిక హక్కులు, చట్టాలను పరిరక్షణ, కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే దేశంలో కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం రాయచోటి స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనలో కార్మిక హక్కులు, చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారని వాటి పరిరక్షణ కోసం బలమైన కార్మికోద్యమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ మానుకోవాలని, ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానం పెరిగే అవకాశం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి నిర్మాణ రంగ కార్మికులకు అన్యాయం చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడు నెలలు దాటుతున్నా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బత్తల రమణ, హుస్సేన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవరావు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి: మంత్రి

విశాలాంధ్ర-రామాపురం : విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా బాగా చదివి మంచి మార్కులతో ఉన్నత స్థాయికి ఎదగా లని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రామాపురం మండలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలు బాగా చదివి మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రస్తుత సమాజంలో కొంతమంది డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఇప్పటి నుంచే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లినట్లయితే అనుకున్నది సాధించవచ్చునన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేందుకు ఇప్పటినుంచే క్రమశిక్షణతో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరప్రసాద్ పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి ఘనపూజలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బీరంగి కొత్తకోట బండెన్న పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చెల్లు గంగరాజు యాదవ్, చెల్లు దినేష్ యాదవ్‌లు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం బీరంగి బండెన్న పీఠాధిపతి లక్ష్మీపతి స్వామికి ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు, ఆలయ అర్చకులు చెల్లు గంగరాజు యాదవ్, చెల్లు దినేష్ యాదవ్‌లు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారికి దుశ్శాలువతో సన్మానించారు. భక్తులు క్యూ లైన్లో వెళ్లి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు దినేష్ యాదవ్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, మార్కండేయ, నాగేశ్వరి సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభల గోడపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : అమరావతిని ఫ్రీ జోన్ చేసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారికి రాష్ట్ర కేంద్రంలోని ఉద్యోగాలలో సమాన హక్కు కల్పించాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠం మండలంలో ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోనుగా ప్రకటించి రాష్ట్రంలోని 26 జిల్లాల నిరుద్యోగులకు రాజధాని ఉద్యోగాలలో సమాన వాటా కల్పించాలని,అదేవిధంగా రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు. నిరుద్యోగుల సమస్యలపై యువత హక్కులపై భవిష్యత్తు పోరాటాలకు ఏఐవైఎఫ్,రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని ఈ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర నలుమూలల నుండి యువతి యువకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన కోరారు. అలాగే ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగుల కు నిరుద్యోగ భృతి మరియు యువతకు చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసు కునే అవకాశం కల్పించి పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి యువతను ప్రోత్సహించాలని వారు కోరారు. అలాగే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా 25 వేల మందికి పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుం దని నిరుద్యోగాన్ని అరికట్టాలంటే కచ్చితంగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని,అమరావతిలో రాష్ట్రంలోని నిరుద్యోగు లందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 6, 7, 8, 9 తేదీల్లో శ్రీకాకుళంలో రాష్ట్ర మహాసభలో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో యువత పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు టోనీ, ఓబులేసు, హరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- అట్లూరు: మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద రెడ్డి మెడికల్ స్టోర్ వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత ప్రత్యేక కంటి వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. మండలంలోని పలు గ్రామాలలో నుంచి సుమారు 150 మంది కంటి చూపు లోపాలపై వైద్య పరీక్షలు చేపిం చుకున్నారు. వారి సౌజన్యంతో కడప పుష్పగిరి కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. కంటి వైద్య నిపుణులు శివకృష్ణ, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లెం శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

శ్రీమంతం వేడుకలో టిడిపి నాయకులు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం గంగల చెరువు చైర్మన్ కట్టా వెంకటరమణ స్వగృహం నందు తన మనవరాలి శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు బోట్ షికార్

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం బోట్ షికార్ గుల్లమాడ సోమశిల మద్దిలే గడ్డ తదితర ప్రాంతాలలో మండల నాయకులు సోమశిల బ్యాక్ వాటర్ కొడమలూరు తదితర ప్రాంతాలలో ప్రయాణం టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు ఎస్ వి రమణ గజ్జల నర సింహారెడ్డి పత్తి సుబ్బరాయుడు ఒంటిమిట్ట ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘం వైస్ చైర్మన్ కట్ట యాదయ్య పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఉక్కు ప్రస్తావన లేకపోవడం దారుణం



విశాలాంధ్ర-చెన్నూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో ఉమ్మడి కడప జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, జిల్లా ప్రజల ఆశా కిరణం అయిన కడప ఉక్కుకు ఒక్క పైసా ఇవ్వకపోవడం దారుణమని కమలాపురం వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగ అధ్యక్షుడు సాయి కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరుల తో మాట్లాడుతు ప్రతి బడ్జెట్ లో రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తోం దని అన్నారు. నేడు కేంద్రం బడ్జెట్లో కడప ఉక్కు పరిశ్రమ ప్రస్తావన లేకపోవడం దారుణంగా ఉంది అన్నారు.

ఘనంగా తుంగా ఫ్యామిలీ ఫంక్షన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి ఫ్యామిలీ ఫంక్షన్ ఆదివారం ప్రొద్దుటూరులోని రాయల్‌కౌంటి ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన వారిని తుంగా వెంకటరామిరెడ్డి పేరు పేరున పలుకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం కనిపించింది. ఆహుతులకు తుంగా భారీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి, ఆయన సోదరుడు, మాజీ మండలాధ్యక్షులు గిరిధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, యర్రగుంట్ల జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పలువురు పురపాలక కౌన్సిలర్లు, వాణిజ్య, వ్యాపారవేత్తలు, ట్రాన్స్‌పోర్ట్ అధినేతలు, తుంగా అభిమానులు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయాలకు అతీతంగా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డి.రాజశేఖర్ పోలీసులను హెచ్చరించారు.ఆదివారం ఉదయం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి సభ దృష్టికి విద్యార్థి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని రావడం,ప్లే కార్డులను చూపించడం నేరమా అని పోలీసులను నిలదీశారు. అన్నమయ్య జిల్లా ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ అక్రమ అరెస్టు తీవ్రంగా ఖండించారు. అప్రజాస్వామ్య చర్యలకు పాల్పడిన పోలీసులను విధుల నుంచి తక్షణం తొలగించి న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు పాల్పడి, చిత్రహింసలకు గురిచేసి కొట్టిన పోలీసు అధికారులను విధుల నుంచి తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు 3 వ తారీఖున సోమవారం ఆందోళనకు పిలుపునిచ్చారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎఐఎస్ఎఫ్ నాయకులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సభ్యులు జి.తేజ్ కుమార్, పల్లపు గంగయ్య, ఎఐవైఎఫ్ నాయకులు పవన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన..

విశాలాంధ్ర-కడప : రాయచోటి పట్టణంలోని ఎన్జీవో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉచిత సంతాన సాఫల్య సలహా చికిత్స శిబిరమునకు అనూహ్య స్పందన వచ్చిందని సుధ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాలాజి నర్సింగ్ హోం శంకరాపురం కడప వారి డాక్టర్ సామ సుధ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఆ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందన్నారు.వారు విశాలాంధ్ర మాట్లాడుతూ పేర్కొన్నారు. వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగిందన్నారు.ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్, ఉచిత అల్ట్రా సౌండ్ స్కాన్, ఉచిత వీర్యకణాల పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ వైద్య శిబిరంలో 90మంది పేషంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న పేషెంట్లకు వైద్య పరీక్షల్లో 25శాతం డిస్కౌంట్ ఇచ్చా మన్నారు.

న్యాయ పరిజ్ఞానంతోనే హక్కుల పరిరక్షణ

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రతి వ్యక్తికి న్యాయ పరిజ్ఞానం ఉన్నప్పుడే వారి హక్కులను రక్షించుకోవడా నికి అవకాశం ఉంటుందని భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర (ఐఏఎల్) కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ అన్నారు. కడప సిటీలోని బసవతారకం న్యాయ కళాశాలలో రాజ్యాంగం చట్టాలపై చైతన్య సదస్సు అనే కార్యక్రమాన్ని భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి కమిటీ బసవతారకం న్యాయ కళాశాల విద్యార్థులతో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగం అనేది దేశాన్ని నడిపించే ఒక సుప్రీం లా అని, మనదేశంలోని వేల సంఖ్యలో కులాలు పదుల సంఖ్యలో మతాలకు రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం అని దానిని కాపాడాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉంటుందని వాచ్ డాగ్స్ లాగా మన రాజ్యాంగాన్ని ప్రజలందరి రక్షణ కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని వారు అన్నారు. బావి భారత న్యాయవాదులైన న్యాయ విద్యార్థులకు న్యాయ పరిజ్ఞానం నైపుణ్యం ఎంచుకున్నప్పుడే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని దేశ ప్రజలందరి హక్కులను రక్షించడానికి వీలవుతుందని వారన్నారు. న్యాయ కళాశాల ప్రిన్సిపల్ షేక్ జహురుద్దీన్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదులకు ఒక పవిత్రమైన బాధ్యతను మన రాజ్యాంగం అప్పచెప్పిందని న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టే బాధ్యతను న్యాయ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి పై ఉందని అలాంటి బాధ్యతను మరిచి పోతే భారత రాజ్యాంగ లక్ష్యా లను కాపాడలేమని అన్నారు. ఐఏఎల్ కడప జిల్లా కమిటీ నాయకుడు వి.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు చేసే చట్టాలను సైతం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లయితే సుప్రీంకోర్టు తిరస్కరించే అవకాశం ఉందని రాజ్యాంగాన్ని అంతా పకడ్బందీగా రాయడం అంబేద్కర్ కె సాధ్యమైందని ఆయన అన్నారు. ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రెడ్డయ్య, డి. నాగముని మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా చేసే చట్టాలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లి వాటిని రద్దు చేయడానికి భారత న్యాయవాదుల సంఘం 1983 నుండి తీవ్రంగా కృషి చేస్తున్నదని జస్టిస్ కృష్ణయ్య ముందుచూపుతో స్థాపించిన ఐఏఎల్‌ను మరింతగా బలోపేతం చేసి ఈ దేశాన్ని సెక్యులర్ దేశంగా నిలబెట్టుకోవడానికి న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదులకు మరింత బాధ్యత ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది షేక్ మన్సూర్ బసవతారకం 200 మంది న్యాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కూలిన బ్రిడ్జి... ఇబ్బందులో ప్రయాణికులు, రైతులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని టిచౌదరవారిపల్లె నుండి గొడ్లవీడు ఎర్రంపల్లి పలుగురోళ్లపల్లె, ముడమాల సిద్దయ్య గారి మఠం గ్రామాలకు రాకపోకలకు గ్రామస్తులు బద్వేల్ నుండి సిద్దయ్య గారి మఠానికి వెళ్లే భక్తులు కూడా అవస్థలను పడుతున్నారు. గతంలో చౌదరివారి పల్లె గ్రామ సమీపంలో బ్రిడ్జి ఉండడంతో నిత్యం వంక నీరు పారుతూ బ్రిడ్జి కూలిపోవడంతో ప్రయాణికులకు ఆ గ్రామ ప్రాంత రైతులకు పంట పొలాలకు ఎరువులు ట్రాక్టర్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలు లేకపోవడం బద్వేల్ నుండి చౌదరివారిపల్లె, సిద్దయ్య గారిమఠం పలుగురోళ్లపల్లి మీదుగా ఏపీఎస్ ఆర్టీసి సర్వీస్ బస్సు సౌకర్యం ఉండేటివి బ్రిడ్జి కూలిపోవడంతో ప్రయాణికులు కు అంతరాయాలు కలుగుతున్నాయి. ప్రస్తుతానికి గ్రామస్తులు రైతులు పొలాలలో ట్రాక్టర్లు వారి వాహనాలు వెళ్లేందుకు మట్టి పోయడం రాకపోకలకు కొంత ఏర్పాటు చేసుకోవడంతో బ్రహ్మ సాగర్ వాటర్ ఎర్రంపల్లి చెరువు నుండి ఈ బ్రిడ్జి వైపు నీరు వచ్చిన మట్టి మొత్తం నీటికి కొట్టుకొని వెళ్లడం రైతు సమస్య లను ప్రయాణికుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని ఆర్అండ్‌బి అధికారులు ప్రజా ప్రతినిధులు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గతంలో బ్రిడ్జిని కోసం ఆర్అండ్‌బి అధికారులు నిధులు కేటాయించడం పనులకు చేసేందుకు కొంత అంతరాయాలు కలగడంతో తిరిగి పనులు ఆపడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలకు రాకపోకలు పోయేందుకు ఏర్పాట్లు చేయాలని రాబోయే వర్షాకాలాలకు బ్రిడ్జిని పూర్తి చేయాలని అదేవిధంగా సోమిరెడ్డి పల్లె వద్ద ఉన్న బ్రిడ్జి తోట్లపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పాపిరెడ్డిపల్లి, కొత్తపల్లె ఏర్పాట్లు చేయాలని ఆ ప్రాంత గ్రామస్తులు రైతులు పొలాలలో వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు. గత 5 సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని దివాలా తీపించిన ముఖ్యమంత్రి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వమే అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేర్చడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వైసిపి వారు అసత్య ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ తో వారు సమాజంలో గౌరవంగా బ్రతుకుతూ నెల పొడుపున పెన్షన్ డబ్బుతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. ఫిబ్రవరి లేక మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ వదిలి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. డీఎస్సీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో ఎటువంటి అవకతవకలు జరగవన్నారు.ఉచిత గ్యాస్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే ప్రజలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులకు ఏదైతే చెప్పామో రైతులకు ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేర్చడం జరుగుతుం దన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఐటి విప్లవం తీసుకువచ్చి భారతదేశంలో హైదరాబాద్ ను హైటెక్ సిటీగా రూపొందించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

మన రాయలసీమ ప్రాంతం లో ఉండే ఎంతో మంది నిరుద్యోగులు కూడా సాఫ్ట్వేర్ ఉద్యోగాలలో స్థిరపడ్డారన్నారు. నిన్న జరిగిన సీఎం ప్రోగ్రాం లో ఒక వ్యక్తి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఇంటి నుంచే లక్షల రూపాయలు సంపాదిస్తున్నానని తన కుటుంబాన్ని మొత్తం నేనే పోషిస్తున్నానని ముఖ్యమంత్రి వర్యులకు చెప్పడంతో సీఎం గారు ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా మంచి జరుగుతుంటే సంతోషించాలి గాని అభివృద్ధిని అసత్య ప్రచారం చేస్తూ చేసిన పనిని చేయలేదనడం ఒక వైసీపీ నాయకులకే చెల్లుతుందన్నారు. ప్రభుత్వం గురించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షించడం జరుగుతుందన్నారు.

ఆదాయపు పన్నుపై కేంద్రం నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర- అట్లూరు: బడ్జెట్ -2025 సంవత్సరం లో ఆదాయపు పన్నుపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయ మని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బోవిల్ల నంద గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విశాలాంధ్ర తో మాట్లాడుతూ రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయించిందని, అలాగే రూ. 12 లక్షల నుండి రూ. 16 లక్షల వరకు 15 శాతం పన్ను, రూ. 16 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు 25 శాతం పన్ను ఉంటుం దన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు,చిన్న చిన్న వ్యాపారస్తులు,పలు ఉద్యోగ సంఘాలు, సంతోషం వ్యక్తం చేస్తున్నాయని నందగోపాల్ రెడ్డి తెలిపారు.

యువత.. పెడదారి..!

(మొదటి పేజీ తరువాయి) పోగొట్టినట్టు చెప్పాడు.

పాన్కార్డ్, ఆధార్ కార్డుతో అప్పులు: అప్పులు ఇచ్చేందుకు అనేక రకాల యాప్లు అందుబాటులోకి వచ్చాయి. పాన్కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నంబర్ ఉంటే చాలు అప్పులు ఇస్తున్నారు. అయితే, భారీమొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. ఈ తరహా యాప్లు, కొందరు అప్పులు క్లియర్ చేసినా వారిని వేధింపులకు గురి చేస్తున్నాయి. ఇదిలావుండగా సులభంగా అప్పులు దొరుకుతుండడంతో ఇంట్లో తెలియకుండానే చాలామంది ఈ తరహా దురలవాట్లకు బానిసలుగా మారుతున్నారు. ఈ అప్పులు భవిష్యత్తులో వారి జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తాయన్న విషయాన్ని గ్రహించడం లేదు.

ఆర్థిక అవసరాలపై దృష్టి అవసరం: పిల్లల ఖర్చుపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలి. అప్పుడే ఈ తరహా వ్యసనాలకు ప్రాథమిక దశలోనే అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉంటుంది. ఖరీదైన వస్తువులు కొనుగోలు చేయడం, ఇంట్లో అవసరాలను తీర్చే పనులు చేయడం, ఫీజులు, ఇతర అవసరాలకు డబ్బులు అడగకపోవడం, కొన్నిసార్లు అవసరానికి మించి డబ్బులు అడగడం, గంటల తరబడి ఫోన్ పట్టుకుని ఉండడం, ఒంటరిగా ఉండేందుకు యత్నించడం వంటివి చేస్తే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని మానసిక వైద్యులు సూచిస్తున్నారు. కొన్నిసార్లు బంధువులు వద్ద కూడా అప్పులు చేస్తుంటారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే వేగంగా వాటి నుంచి దూరంగా ఉండేలా చేయవచ్చునని చెబుతు న్నారు. ఆలస్యం అయితే ఆర్థికంగా తీవ్ర స్థాయిలో నష్టపోవడంతోపాటు కొన్నిసార్లు పిల్లల ప్రాణాలు కోల్పోవచ్చునని చెబుతున్నారు.

బద్వేల్ ఇంచార్జ్ ఎంపీడీవోగా రామనాథరెడ్డి

విశాలాంధ్ర -బద్వేలు : గోపవరం ఎంపీడీవో గా పని చేస్తున్న రామనాథరెడ్డి బద్వేలు ఇంచార్జ్ ఎంపీడీవో గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. అయితే బద్వేలు ఎంపి డిఓ గా పనిచేస్తున్న మల్లేశ్వరి ట్రైనింగ్ కోసం వెళ్లారు. బాధ్యతలను స్వీకరిం చిన రామ నాథరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అందజేస్తామన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : అన్నమయ్య జిల్లా సంబేపల్లి లో జరిగిన సీఎం సభలో తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని గట్టిగా అరిచి వినిపించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్ ను పోలీసుల చేత పిడు గుద్దులు గుద్దించడమే గాక బలవంతంగా పోలీస్ స్టేషన్ లాకెళ్లి రాత్రిపూట పోలీసుల చేత దగ్గర ఉండి తను అసభ్య పదజాలంతో దూషించడమే గాక ,చిత్రహింసలు పెట్టించిన జిల్లా ఎస్పీని సస్పెండ్ చేయాలని సిపిఐ పీలేరు నియోజకవర్గం కార్యదర్శి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలు మదనపల్లి బీటీ కళాశాలను యూనివర్సిటీగా చేయాలని, మదనపల్లి మెడికల్ కళాశాల,ప్రైవేటీకరణ చేయొద్దని, జీవో నెంబర్ 107 ,108 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేసిన వారిని ఈ విధంగా చిత్రహింసలు పెట్టడం ఏ రాజ్యాంగంలో ఉందని వారు ప్రశ్నించారు మేము కూడా ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేయడంతో పాటు న్యాయపోరాటం కూడా చేస్తామని హెచ్చరించారు.

చేసేది చిన్న సాయమైనా అంతులేని ఆనందాన్ని కలిగిస్తాయి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పిల్లలు చిన్న సహాయం అడిగారు అలాగే అన్నాం. అందరం భాగస్వాములైతే చాలామందికి అందించవచ్చు. ప్రతి సంవత్సరం విధివంచితులకు నవంబర్‌లో దుప్పట్లు, విధ్యార్థులకు ఫిబ్రవరిలో ఎగ్జామ్ కిట్లు ఇవ్వడం గత పదేళ్లుగా మన వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చేయడం ఆనవాయితీగా వస్తున్నదని నిర్వాహకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడ ప్రతిబావంతులైన స్టాఫ్ మరియు పిల్లలు ఉన్న కొన్ని పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. కడప మరియు అనంతపురం జిల్లాలోని మన సంస్థ ప్రత్యేకంగా గుర్తించిన 12పాఠశాలల్లోని 1000మంది పది మరియు ఇంటర్ విధ్యార్థిని, విధ్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ ఇవ్వబోతున్నా మన్నారు. ఈ కిట్స్ అందజేసేటప్పుడు పిల్లలకు మోటివేట్ చేయాలన్నది కూడ ముఖ్య ఉద్దేశం. ఎగ్జామ్ ఫియర్ నుంచి బయటకు తెప్పించి రిలాక్స్ అయ్యేలా ఒక్కో పాఠశాలలో గంట లేదా రెండు గంటలపాటు ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతోంది. వివేకానంద ఫౌండేషన్ ఫోన్ పే నంబర్ 88972 92237 అని అండగా నిలవాలని అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీధర్, ఛైర్మన్ రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం చిట్వేల్ మండలంలోని కోట వెంకటరాజు రాయపురం (కెవిఆర్ఆర్ పురం) లో, పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామపంచాయితీలోని కుమారునిపల్లి హరిజనవాడలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ అబివృద్ధిలో వెనుకాడమన్నారు.వైసిపి ఆరాచక పాలనలో అబివృద్ధి లేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అబివృద్ధి పనులకు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అబివృద్ధి కొరకు నిదులు అడిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో దశల వారీగా రింగ్ రోడ్లు, సిమెంట్ రోడ్లు నిర్మిస్తామన్నారు.ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కి, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి కి, సీనియర్ నాయకులు కోడూరు జనార్ధన్ నాయుడు కి,కల్లా చలపతి కి,కట్టా గుండయ్యానాయుడు కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.స్థానికులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహెంధర్ రెడ్డి, పిఎస్ వేణు, సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీనాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు, వేమన సుబ్రమణ్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

డివిఎంసి ద్వారా విద్యుత్ లైన్ పరిష్కారం

విశాలాంధ్ర- పీలేరు : గత నెల జనవరిలో పీలేరులో జరిగిన విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను ఆయా శాఖలు పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం హర్షణీయమని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధి షావలి అన్నారు. పీలేరు పంచాయతీలోని పటేల్ వీధిలో ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కానీ, శిథిలావస్థకు చేరిన కరెంటు స్తంభాన్ని పీలేరు ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏఈ ఖాదర్ ఇలాహి వెంటనే స్పందించి కొత్త కరెంటు స్తంభం ఏర్పాటుచేసి వెనువెంటనే కరెంటును కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఇదేవిధంగా పీలేరు మండల అధికారులను సమన్వయ పరచుకొని ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కార దిశగా కృషి చేస్తామని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధిషా వలి అన్నారు.

నజీరుల్లాషా సాహెబ్ ట్రస్ట్ అభివృద్ధికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మైదుకూరు రోడ్డు కశెట్టి హైస్కూల్ ప్రక్కన ఉన్న నజీరుల్లాషా సాహెబ్ ట్రస్ట్ ప్రాపర్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నజీరుల్లాషా స్థల ఆవరణంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో నజీరుల్లాషా సాహెబ్ ట్రస్ట్ కమిటి ప్రాపర్టి అభివృద్ధి కార్యక్రమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నజీరుల్లాషా ట్రస్టుకు సంబంధించిన 1944లో హజరత్ నజీరుల్లాషా కమిటీని ఏర్పాటు చేసుకున్నారని గుర్తుచేశారు. 1976లో కమిటీని ఏర్పాటుచేసుకొని ట్రస్టు యొక్క ఆస్థులను పరిరక్షిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం నజీరుల్లాషా ట్రస్టు ఆస్థులను అభివృద్ధికి ఒక కమిటీని ఏర్పాటుచేసుకొని ఆ ఆస్థిని ఏ విధంగా అభివృద్ధి చేయాలో చర్చించుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ ట్రస్టు అభివృద్ధికి కృషి చేద్దాం అని తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నడిబొడ్డున ఉన్న నజీరుల్లాషా ట్రస్టు ఆస్థులు ముస్లింలు అనుభవించుకునేందుకు దాతలు ఈ స్థలాన్ని ఇవ్వడం ఎంత హర్షనీయం అన్నారు. ట్రస్టు ఆస్థుల పరిరక్షణ కోసం ప్రధానంగా ప్రహారి నిర్మాణానికి తన వంతు రూ.10లక్షలు విలువ గల మెటీరియల్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ నజీరుల్లాషా ట్రస్టు ఆస్థులను 1986లో ఒక కంటి డాక్టర్‌కు అమ్మే ప్రయత్నం చేయగా ఆనాడు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ముస్లిం మత పెద్దలు, ట్రస్టు ఆస్థులను కాపాడుకోగలిగామని గుర్తు చేశారు. 2005లో కమ్యూనిటి హాల్‌ను 21సెంట్లలో నిర్మించామని అన్నారు. మిగిలిన ఆస్థిని ట్రస్టు కమిటి సభ్యులు కాపాడుతూ వస్తున్నారన్నారు. ఇటివల కొంతమంది ఈ ఆస్థి మాది అని అమ్మే ప్రయత్నాలను అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ట్రస్టు ఆస్థుల అభివృద్ధికి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తోడ్పాటుతో కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో అడ్వకేట్ దాదాపీర్, ఇనాయతుల్లా, అడ్వకేట్ నూరుల్లా, బొల్లవరం బాషా, ఇక్బాల్, అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొని ప్రసంగించగా ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ వార్షికోత్సవానికి తరలి వెళ్లిన రెడ్డి జేఏసీ సంక్షేమ సంఘం నాయకులు

విశాలాంధ్ర - కలికిరి: స్థానిక మండల కేంద్రంలో ఆదివారం ఇందిరమ్మ కాలనీ దగ్గర ధరణి హోటల్ నందు రెడ్డి జేఏసీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి ల ఆధ్వర్యంలో రెడ్డి జేఏసీ సంక్షేమ సంఘం కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుపతిలో జరుగుతున్న భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ ఎనిమిదో వార్షికోత్సవ కార్యక్రమానికి కలికిరి మండలం ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వాహనాలలో రెడ్డి జేఏసీ సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వెళ్లడం జరిగినదని అన్నారు.

మానవతా సేవా సంస్థ రీజినల్ సమావేశం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : రాయచోటి ప్రతిభ కాలేజ్ నందు మానవతా రాయచోటి చైర్మన్ గంగిరెడ్డి అధ్యక్షతన రీజినల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మానవతా వ్యవస్థాపకులు సెంట్రల్ కమిటీ చైర్మన్ ఎన్. రామచంద్రారెడ్డి విచ్చేసారు. రాయచోటి లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, చిన్నమండెం మండలాల్లో మానవతా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మానవత అకౌంట్ నిర్వహణ, మానవతా సేవలు, అందరికి చేరే విధంగా పని చేయాలనీ, సభ్యులు సభ్యత్వం 70% సేవ కార్యక్రమాలకు ఉపయోగించాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు యన్. సహదేవరెడ్డి, వై. ప్రసాద్ యాదవ్, బ్రహ్మానందరెడ్డి, షకీల్, రాయచోటి మానవతా సభ్యులు లక్కిరెడ్డిపల్లి చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం, కన్వినర్ ఏ.శివయ్య కోశాధికారి పి.రవి శంకర్, అన్ని మండలాల మానవతా సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఆటోపై పోలీస్ నెంబర్ తప్పనిసరి:సిఐ

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల పరిధిలోని ఆటో డ్రైవర్లను అందరిని ఆదివారం సాయంత్రం ఖాజీపేట పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రతి ఆటోకు పోలీస్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని పోలీస్ నెంబర్ లేని ఆటో డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని సిఐ మోహన్ హెచ్చరించారు. అలాగే రాత్రి వేళల్లో తిరిగే ఆటో డ్రైవర్లకు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినచో వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సీఐ తెలిపారు. అదేవిధంగా ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌తో పాటు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని ప్రొద్దుటూరు జిల్లా అదనపు కోర్టు న్యాయమూర్తి జి.ఎస్. రమేష్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న న్యాయ మూర్తిని ఆలయ అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. న్యాయమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు పివి కృష్ణారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయం గురించి వివరించారు. న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, గురు స్వాములు, కమిటీ మెంబర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు: ఎస్సై

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలో ఉన్న వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన అధికంగా ప్రయాణికులను ఎక్కించుకున్న లైసెన్స్ లేనివాళ్లు వాహనాల నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని బ్రహ్మంగారిమఠం ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ శాఖ జిల్లా ఎస్పీ ఈసీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, రూరల్ సీఐ శివశంకర్ ఇచ్చిన సూచనల మేరకు డ్రైవర్ల వృత్తిలో ఉన్నవారు పోలీసుల నిబంధనలను పాటించి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. తద్వారా సురక్షితంగా ఇళ్లకు చేరే విధంగా చూడాలని మద్యం సేవించి వాహనాలు నడిపినా మైనర్లు వాహనాలు నడిపిన చర్యలు తప్పవన్నారు. అలాగే వాహనాలు అధికంగా వేగంతో వెళ్లకూడదని డ్రైవర్ యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నిత్యం బ్రహ్మంగారి మఠానికి భక్తులు అధికంగా వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తిరిగి వారి సొంత గృహానికి చేరే విధంగా వాహనదారులు చూడాలన్నారు. వాహనాలు అడ్డంగా రోడ్లపై పెట్టి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని వారు సూచించారు. ఎవరైనా పోలీస్ వారి నిబంధనలను వ్యతిరేకించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని గుర్తించండి

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర- చెన్నూరు : జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుం డా తగిన చర్యలు చేపట్టాలని, చెన్నూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు పరిశీలిం చారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా రు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాల న్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల న్నారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వ హించాలని సి.ఐ పురుషోత్తం రాజుకు సూచించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఇన్స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, చెన్నూరు సి.ఐపురుషోత్తం రాజు, పాల్గొన్నారు.

ఇది అంకెల గారడీ బడ్జెట్: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్రమంత్రి నిర్మలా సీతా రామన్ పార్లమెంటులో శనివారం ప్రవేశపెట్టింది అంకెల గారడీ బడ్జెట్ అని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అంకెలగా రెడీగా ఉందన్నారు. కేవలం నామమాత్రంగా ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సామా న్యులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. గత10 సంవత్సరాలుగా ప్రతిసారి కేంద్ర బడ్జెట్లో ఏపికి అన్యాయం చేసినట్టుగానే ఈ సారి బడ్జెట్లో కూడా మోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశకు అన్యాయం చేసిందని ధ్వజ మెత్తారు. విభజన చట్టం లో 13 వ షెడ్యూల్ ప్రకారం దుగరాజ పట్నం ఓడరేవు ను కేంద్రం ని ర్మించాల్సి ఉంద న్నారు. ఏ విధంగా చూసినా కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగినట్లు కాంగ్రెస్ భావిస్తుందని అయన వెల్లడించారు.

డ్యాంలో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - వల్లూరు : ప్రమాదవశాత్తు ఆదినిమ్మాయిపల్లి డ్యాంలో పడి యశ్వంత్ (20)మృతి చెందాడు. ఆదివారం మండల కేంద్రంలోని ఆది నిమ్మాయిపల్లి డ్యాం కు ప్రొద్దుటూరుకు చెందిన యశ్వంత్ స్నేహితులతో సరదాగా గడపడానికి వచ్చి ప్రమాదవశాత్తు నీటి మడుగులో పడగా స్నేహితులకు బయటికి తీయగా ప్రాణం ఉన్నదే అని నమ్మకంతో 108 వాహనం ద్వారా చెన్నూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు డ్యామ్ వద్ద ప్రమాదక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

జానపద సాహిత్య పరిశోధన శిఖరం 'తంగిరాల'

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జానపద సాహిత్య పరిశోధన శిఖరం ఆచార్యతంగి రాల వెంకటసుబ్బారావు అని వివిధ సంఘాలు, పార్టీల నేతలు కొనియాడారు. రేనాటి సూర్య చంద్రుల విగ్రహ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వ హించిన తంగిరాల సుబ్బారావు సంస్మరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తొలుత చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎన్.రవిశం కర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడు తూ త్యాగం, దాతృత్వా లకు ప్రతీకలైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డిలకు సరైన గుర్తింపు, గౌరవం లభించలేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి అనాదిగా సాంస్కృతిక పరంగా, సాహిత్య పరంగా అన్యా యం జరుగుతోందన్నారు.ఈ పరిస్థితుల్లో రేనాటి పల్లెల్లో విస్తృతంగా పర్యటించి తన పరిశోధనల ద్వారా ఉయ్యాల వాడ, బుడ్డా వెంగళరెడ్డి జీవిత చరిత్రలను వెలికి తీసి పుస్తక రూపంలో అందించిన తంగిరాలను రాయలసీమ ప్రజలు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. భూతపురి సుబ్రమణ్యశర్మ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి మాట్లాడు తూ వీరగాథ సాహిత్య పరిశోధనలో తంగిరాల మేటి అని, ఆయన మరణం సాహిత్య రంగానికి తీరని లోటన్నారు. తెలుగు నేలలో వీరగాథ సాహిత్యమనగానే తొలుత గుర్తు వచ్చే పేరు తంగిరాలేనన్నారు. . సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ తంగిరాల మరణం రాయలసీమ జానపద సాహిత్యానికి తీరని లోటన్నారు. ఆయన చివరి రోజుల్లో 8 వేల పైచిలుకు విలువైన గ్రంథాలను బ్రౌన్ లైబ్రరీకి బహూకరించారని కొనియాడా రు. శ్రీరస అనే సాహిత్య సంస్థను, చైతన్య కవిత అనే పత్రికను ఆయన నడిపారని తెలిపారు. 1967-68లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తనకు గురువని నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి జిల్లా కన్వీనర్ దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, జానమద్ది సాహితీ పీఠం అధ్యక్షులు జానమద్ది విజయభాస్కర్, సీపీఐ నాయకు లు సావంత్ సుధాకర్‌రావు, మల్లికార్జునరెడ్డి, ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్వీ భాస్కర్‌రెడ్డి, రామశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్పీ నాయకుడు సుబ్బరాయుడు, ఏపీ దళితమిత్ర అధ్యక్షుడు కైపు రామాంజనేయులు, లోక్ సత్తా నాయకుడు దేవరశ్రీకృష్ణ, రెవెల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేశు యాదవ్, ఒరుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

సీపీఎస్, ఎన్ఈపీలపై ప్రభుత్వాల తీరు సరిలేదు: ఎస్టీయు

విశాలాంధ్ర-కలసపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని సీపీఎస్, ఎన్ఈపీ ఈ రెండు ప్రధాన సమస్యలపై ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్టడం జరుగుతోందని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మహారాష్ట్రలోని కొల్లాపూర్‌లో జాతీయ అధ్యక్షుడు ప్రభాకర్ ఆర్డే అధ్యక్షతన నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టులా మారిన ఎన్ఈపీ ఉద్యోగ ఉపాధ్యాయ ఉపాధ్యాయుల భవిష్యత్‌కు ప్రమాదకారిగా పరిణమించిన సీపీఎస్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ సదస్సులోని 19 రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారని వెల్లడించారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై కూ లంకషంగా చర్చించామని భవిష్యత్‌లో తీసుకోవాల్సిన నిర్ణయాలపైన అవగా హనతో ముందుకు వెళ్లే బాధ్యతను చేపట్టామన్నారు. ప్రాథమిక విద్యా వ్యవస్థను కూకటివేళ్లతో సహా పెకలించేలా తయారైన నూతన జాతీయ విద్యావిధానంను వెనక్కు తీసుకోకపోతే ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల మనుగడ ప్రశ్నార్థకమన్నారు. ఈ విషయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో గత, ప్రస్తుత ప్రభుత్వాలు అత్యుత్సాహం చూపుతున్నాయని దీనికి తోడుగా కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తూ ప్రవేశపెట్టిన సీపీఎస్ కారణంగా ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు నడిరోడ్డున పడే దుస్థితి నెలకొందన్నారు. ఈ విధానాలపై అలుపెరుగని పోరాటం చేస్తామని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు మధుసూదన్‌రాజు, సుబ్బారెడ్డి, వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి భాదితులకు వరం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి సహాయ నిధి భాదితులకు వరం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కొనియా డారు. ఆదివారం పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయితీలోని మల్లెంవారిపల్లి లో పర్యటించారు. బొగ్గిరెడ్డి సుబ్బారెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ-40,900 రూపాయలు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీనాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు, పుల్లంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నారే సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ముద్దా గంగిరెడ్డి, వెంకటసుబ్బయ్యయాదవ్ పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

విశాలాంధ్ర - వేముల : వేముల మండలం కణం కింద కొట్టాలలో ఈరోజు ఉదయం సింగంశెట్టి పద్మావతి 50 సంవత్సరాలు అన్న మహిళ దారుణ హత్యకు గురైనది వివరాలకు వెళితే ఆదివారం ఉదయం పశు వుల మేపుకోవడానికి తోట దగ్గరికి వెళ్లిన పద్మావతి మధ్యాహ్నం తిరిగి రాకపోవడంతో ఆమె భర్త వెతకడానికి వెళ్లారు అప్పటికే పద్మావతిని గుర్తుతెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపారు పద్మావతి అక్కడికక్కడే మృతి చెందినది పద్మావతి మెడలో ఉన్న బంగారు గొలుసు కమ్మలు దుండగులు తీసుకుపోయినరూ దీనిపై వేముల పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

డాక్టర్లుగా సమాజానికి ఎంతో ఋణపడి ఉన్నాం

ప్రముఖ వైద్యులు డాక్టర్

విశాలాంధ్ర-కడప : వైద్య సేవ గొప్ప సేవని.. డాక్టర్స్ గా సమాజానికి మనం ఎంతో ఋణపడి ఉన్నామని, పేద ప్రజలకు సేవలందించినప్పుడే డాక్టర్ వృత్తికి సార్థకత ఉంటుం దని ప్రముఖ వైద్యులు,జన విజ్ఞాన వేదిక, వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మా రెడ్డి పేర్కొన్నారు. రిమ్స్ కడప నందు వైద్య విద్యార్థుల కోసం రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యస్.ఎ.యస్.ఫరూక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన "వైద్య వృత్తి - ప్రాముఖ్యత - బాధ్యత అనే అంశం పై జన విజ్ఞాన వేదిక ,కడప జిల్లా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ వి.బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ.. వైద్య వృత్తి చాలా కీలకమైన వృత్తిని, మంచి ఉత్తమ ఫలితాలతో వైద్య వృత్తిలో సీట్లు పొందడం అభినందనీయమని, అయితే తమ లక్ష్యం పేదలందరికీ వైద్య సేవలు అందించే విధంగా ఉండాలని, వైద్యం ఖరీదైై పోయిన నేటి పరిస్థితులలో వైద్య సేవలు సమాజం లో అందరికీ అందుబాటులో తేవాలని కోరారు.. నేడు ఒక విద్యార్థి యం.బి.బి.ఎస్ పూర్తి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని వాటిని ప్రజలు పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లించడం వలన మీరు ఈ కోర్సులు పూర్తి చెయ్యగలుగుతున్నారని అందుకే మనమంతా సమాజానికి, ప్రజలకు ఋణపడి ఉన్నామని పేర్కొన్నారు. వైద్య వృత్తి లో అనుభవం తో కూడిన విద్య కోసం ప్రతి ఒక్కరూ "బాడీ గోనర్స్" అవయవ దానం చేయాలని, అప్పుడే మనం చనిపోయిన తర్వాత కూడా భోధించవచ్చని తెలిపారు. యం.బి.బి.ఎస్. ప్రథమ,ద్వితీయ సంవత్సర విద్యార్థుల కు సరైన పద్ధతిలో నాడీ స్పందనలను ఎలా లెక్కించాలో ప్రయోగాత్మకంగా చేసి,చేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్. రాంగోపాల్ వర్మ, ప్రముఖ ఈ.ఎన్.టి.వైద్యులు డాక్టర్ ఫరూక్, జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు విశ్వనాథ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ లు మాట్లాడుతూ.. ఉత్తమ పౌర సమాజం కోసం మనమంతా కలిసి కృషి చేయాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని,మంచి మానవ సంబంధాలతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. చివరిలో ప్రముఖ జన విజ్ఞాన వేదిక మాజీషియన్ హరేరామ్ ప్రదర్శనలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమం లో సనావుల్లా, మంజూరు బాషా, రామ్ బాబు,శంకరయ్య,హరి పాల్గొన్నారు.

యర్రగుంట్ల పోలీసుస్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

ఫిర్యాదుదారులకు న్యాయం
పోలీసులకు అశోక్‌కుమార్ దిశానిర్దేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లా నూతన ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం స్థానిక పోలీసుస్టేషన్ ను సందర్శించారు. ట్రైనీ డీఎస్పీ భవానీ, సీఐ నరేష్‌బాబులతో ఎస్పీ సమావేశమై చర్చించారు. ఇక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సమస్యలపై పోలీసుస్టేషన్‌కు వచ్చే వారికి న్యాయం జరిగేలా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శాంతిభద్రతలపై నిరంతరం నిఘా ఉంచాలని దొంగతనాలు జరగకుండా గస్తీని పటిష్టం చేయాలని ఎస్పీ ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా కృషి చేయాలని ఉద్బోధించారు.

కళాతరంగని సంస్థ ఆధ్వర్యంలో 171 వ సంగీత నృత్య పోటీలు

విశాలాంధ్ర-మదనపల్లె: కళాతరంగని సంస్థ ఆధ్వర్యంలో 171 వ సంగీత నృత్య పోటీలు చిన్నారి బాల బాలికలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు వేదికగా నిలిచాయి. ఆదివారం మదనపల్లి పట్టణం స్థానిక ప్రభుత్వ బిసెంట్ దివ్యజ్ఞాన (బిటి) కళాశాల నందు బిసెంట్ హాల్లో జరిగిన ఈ పోటీలకు పెద్ద సంఖ్యలో తమ ప్రతిభను చాటుకోవ టానికి తరలివచ్చారు. కళా తరంగిణి సంస్థ నిర్వాహకులు రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కోఆర్డినేటర్లు అపుస్మా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు సెవెన్ హిల్స్ స్కూల్ కరస్పాండెంట్ రఘునాథరెడ్డి, భయ్యా రెడ్డి వీర కేశవరెడ్డి, శ్రీనివాసులు నాయుడు,మోడెం శ్రీనివాస రావు, అభి, రామకృష్ణారెడ్డి, ఆనంద రెడ్డి, లు హాజరయ్యారు. ఇందులో భాగంగా కూచిపూడి, భరత నాట్యం, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలు, భక్తి పాటలు ఆలాప న, గేయాలు,తెలుగు పద్యాలకు సంబంధించి విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సంగీత నృత్య పోటీలలో విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేశారు.

మదనపల్లె ఉపాధ్యాయుడికి జాతీయ స్థాయి అవార్డు

విశాలాంధ్ర-మదనపల్లె : తమిళనాడు లోని తిరుపత్తూరు లో అలరించిన జాతీయ స్థాయి ఉర్దూ కవి సమ్మేళనంలో మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న పఠాన్ మహమ్మద్ ఖాన్ కు జాతీయ స్థాయి ఆషిక్-ఏ-రసూల్ అవార్డు లభించింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు తమిళనాడు లోని తిరుపత్తూరు లో నిర్విరామంగా అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా తమిళనాడు అంజుమన్ -ఏ-మొహిబ్బాన్-ఏ- ఉర్దూ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ మజహర్ పీరా, కార్యదర్శి అన్వర్ ఖాదరీలు జాతీయ స్థాయిలో మహమ్మద్ ఖాన్ ఉర్దూ సాహితీ సేవలను కొనియాడారు. అనంతరం ఆయన కు దుశ్శాలువ, జ్ఞాపిక తో సత్కరించి జాతీయ స్థాయి అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉర్దూ కవులు, సాహితీ వేత్తలు, భాషాభిమానులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

-ఎస్పీ, సీఐ, ఎస్‌లను సస్పెండ్ చేయాలి
:సీపీఐ అన్నమయ్యజిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీన సంబేపల్లి లో నిర్వహించిన సీఎం బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో మార్చొద్దని,జీఓ నెంబర్ 107,108 రద్దు చేస్తామని మీరు ఇచ్చిన హామీలను అమలు చేయమని నినాదాలు ఇచ్చినందుకు ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమ అరెస్టు చేయడాన్ని సిపిఐ జిల్లా సమితి ఖండిస్తున్నట్లు . సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 107,108ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే కొనసాగించాలని, పిపిపి విధానంలోకి మర్చదండి అని డిమాండ్ చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి చితక బాదడం పూర్తిగా ప్రజాస్వామ్యం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీస్ అధికారులు ప్రజల ప్రాథమిక హక్కు పై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు. ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని, తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే పోలీస్ అధికారులు రాజకీయ నాయకులకు సపోర్టుగా నిలబడుతూ,విద్యార్థి నాయకులను అసభ్యకరంగా తిడుతూ, అరెస్టు చేయడం, కొట్టడం ఇది ఎక్కడ ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. అక్రమగా అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను వెంటనే విడుదల చేయాలని,లేని పక్షాన సిపిఐ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీఎం సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పట్ల జిల్లా ఎస్పీ గారు,సంబేపల్లి ఎస్ఐ,సిఐ వ్యవహరించిన తీరు రాజ్యాంగ విరుద్ధమని,వీరు ప్రజాస్వామ్యంలో పనిచేస్తున్నారా అనే అనుమానం వస్తుందని,వీరిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిటిమిటిచింతల గ్రామ ప్రజలకు..

న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

- భూములు, ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలి
: సిపిఐ వైఎస్ఆర్ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం చిటిమిటి చింతల గ్రామంలోని ప్రజల యొక్క భూములు ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. చిటిమిటి చింతల గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బళ్లారి నుండి గుంతకల్లు వరకు ఏర్పాటు చేసినటువంటి నేషనల్ హైవే పనుల్లో భాగంగా చిటిమిటి చింతల గ్రామ ప్రజల యొక్క భూములు ఇళ్ల స్థలాలు సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు చేపట్టాలని ఆయన అధికారం యంత్రాంగానే కోరారు. గతంలో బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్ కు భూములు ఇచ్చిన కూడా వారికి ఉద్యోగాలు కల్పించడంలో బ్రహ్మిని యాజమాన్యం పూర్తిగా విఫలం అయిందని. భూములు కూడా కారు చౌకగా బ్రహ్మణి యాజమాన్యం దక్కించుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఎవరైతే భూమి సాగు చేసుకుంటున్నారు వారికి ప్రభుత్వం పట్టాలిచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి,చంద్రశేఖర్, బాదుల్లా,సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్,జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్,చేనేత సమైక్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ,సిపిఐ మండల నాయకులు కృష్ణ, రంగనాయకులు,శ్రీనివాసులు, బాలాజీ, నాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర-వేంపల్లి: మోదీ ప్రభుత్వం ప్రవేశపెటిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అన్యాయంగా ఉందని ఆదివారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ నిరసనకు దిగింది. ఆ మేరకు మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి బడ్జెట్‌కు వ్యతిరేకంగా నల్లజెండాల ప్రదర్శన న్విహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగి నట్లే ఈ సారి కూడా కేంద్ర బడ్జెట్ లో కడప జిల్లా కు, రాయల సీమకు,రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్రంలో మోదీ ప్రభుత్వ మనుగడ టిడిపి మీద ఆధారపడి వుంది కనుక ఈ సారి రాష్ట్రానికి తప్పక న్యాయం జరుగుతుందని అందరూ భావించారన్నారు. అందుకు పూర్తి విరుద్ధంగా జరిగిందని, ప్రజల ఆశలు అడియాశలయ్యా యని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో 13 వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగాలి. దీనికి కావలసిన భూమి,నీరు,విద్యుత్ శక్తి, రవాణా సౌకర్యాలు,ముడి పదార్థా లు అన్నీ జిల్లాలో వున్నాయని కానీ నిర్మాణానికి నోచుకోలేదని, ఈ సారి బడ్జెట్ లో కూడా ప్రస్తావన లేదన్నారు. కడప - రాయచోటి - బెంగులూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గం రాయల సీమ సమ గ్రాభివృద్ధికి ఎంతో అవసరం. అందువల్ల 2008-2009 రైల్వే బడ్జెట్ లో ఈ లైన్ మంజూరైందని, కడప నుంచి పెండ్లిమర్రి వరకు లైన్ పూర్తయిందన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ఈ సారి బడ్జెట్ లో నైనా ఈ లైన్ కు నిధులు మంజూరు చేస్తారని ఈ ప్రాంత ప్రజలు భావించారన్నారు. కానీ కేంద్ర బడ్జెట్లో దీని ప్రస్తావనే లేదన్నారు. . ఇందుకు నిరసనగా ఆదివారం వేంపల్లి లో కాంగ్రెస్ పార్టీ నిరసన దీక్ష చేపట్టినట్లు తులసి రెడ్డి వెల్లడించారు. నిరసన దీక్షల్లో కాంగ్రెస్ నాయకులు రామాంజనేయ రెడ్డి, ఉత్తన్న,బద్రి నాథ్,వెంకటేష్, మహ బూబ్ బాషా,రవి,వినయ్, అయిచర్ రమణ, సాయి, శ్యాం, దిలీప్, కిరణ్, విజయ్, పాపయ్య,వినయ్ పాల్గొన్నారు.

5న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 5 ఫిబ్రవరి 2025 న బుధవారం ఉదయం విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ పిలుపునిచ్చారు. ఆదివారం తన కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నాకు ముస్లిం మైనార్టీలు లక్షలాది మంది తరలి రావాలని పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడుకుందామన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును 3 కోట్ల మంది ముస్లిం మైనార్టీల అభిప్రాయాలను పట్టించుకోకుండా వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలపడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఓటు వేసి ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

స్కానర్ వినియోగించుకొని

కరెంట్ బిల్ కట్టండి

బిల్లులోనే స్కానర్

విశాలాంధ్ర -సుండుపల్లె: కరెంట్ బిల్లు కట్టే వారికి సులభతరంగా బిల్లులను చెల్లించేలా కరెంటు బిల్లులోనే క్యూఆర్ కోడ్ ద్వారా స్కానర్ ఉంటుందని ఈ సేవలను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సుండుపల్లి మండల విద్యుత్ శాఖ అధికారి చిట్టిగారి రమేష్ బాబు ఆదివారం తెలిపారు. ఇకపై మీసేవ, సచివాలయాలు, విద్యుత్ కేంద్రాల చుట్టూ తిరగకుండా ఫోన్ పే, గూగుల్ పే ల ద్వారా ఇంటి దగ్గర నుండి బిల్లులు చెల్లించవచ్చని తెలియజేశారు. జనవరి నెల నుండి ఈ అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని అన్నారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్ శాఖ పురోగతి కోసం ప్రతి ఒక్క వినియోగదారులు సహకరించాలన్నారు.